జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 29 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7



## డేటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలి - కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్ / నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్ లు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో కలెక్టర్ జితేష్ వి పటేల్ మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు డేటా ఎంట్రీ కోసం ఉత్సాహవంతులైన యువత యువకులను కూడా నియమించుకోవాలని కోరారు. తహసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు కళాశాలలో

మిగతా 2 లో...

- 'దీక్ష దివస్' కు నేటికీ 15 ఏళ్లు..
- ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మలుపు తిప్పిన దీక్ష
- 29 నవంబర్ 2009 న ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న కేసీఆర్
- తెలంగాణ వచ్చుడో - కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ముందుకు
- 11 రోజులపాటు ఉద్యమం తీవ్ర రూపం
- ప్రస్తుతం రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల పోరు
- దీక్ష దివస్, విజయోత్సవ సభలతో
- వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయం

# తెలంగాణ ఉద్యమ ఊపిరి...
# దీక్షా దివస్...



2 లో..





ఉమ్మడి రాష్ట్ర పాలనలో మగ్గుతు.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై జరుగుతున్న ఉద్యమానికి ఊపిరిగా నిలిచింది దీక్ష దివస్. స్వరాష్ట్ర ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు జరుగుతున్న.. అవేమి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై ఇంతటి ప్రభావితాన్ని చూపలేక పోయాయి. తొలిదశ ఉద్యమంలో ఎంతోమంది సమిధులై.. మలిదశ పోరాటంలో వందల మంది ప్రాణ త్యాగాలు చేసినవన్ని కలగలిపి 'దీక్ష దివస్' పేరిట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాయి.

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి



## కల్తీ తిండితో...
## ఆగమవుతున్న ప్రజలు

**విచ్చలవిడిగా కల్తీ, చోద్యం చూస్తున్న అధికారులు.**

**ధనార్జనే ధ్యేయంగా కల్తీ వ్యాపారులు**

**అశ్వాపురం, నవంబర్ 28, ప్రజా జ్యోతి**

నియోజకవర్గంలో కల్తీ అలజడి నాసిరిక వస్తువులతో వ్యాపారుల దందా వ్యాపారులకు డబ్బు సంపాదనే ప్రధానం. ప్రభుత్వ నిబంధన వీరికి తెలియదు తెలిసిన పట్టించుకునే విధానం కనబడడం లేదు. ఇలా చేయడం తప్పు అని చెప్పాల్సిన అధికారులు నాలుగు పైసలు చేతిలో పడే సేసరికి చూసి చూడనట్టుగా పోతున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యం గుల్ల అవుతుందని, ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు తినే ఆహారంలో కల్తీ దీనివల్ల కడుపు రోగాల పుట్టగా మారుతుందని కొంతమంది ప్రజల ఆవేదన. ఆహారానికి సంబంధించిన అన్ని రకాల వ్యాపారుల పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ లైసెన్స్ మంజూరు చేయాలి. ఈ శాఖ నియమించే నియమనిబంధనలు వ్యాపారులు తప్పకుండా పాటించాలి. అలా పాటించని వ్యాపారులపై కేసు

మిగతా 2 లో...

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని
## విజయవంతం చేయాలి

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**లక్ష్మీ దేవిపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో నేడు జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంఛార్జి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కోరారు. గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కోసం కేసీఆర్ దీక్షా దివస్ చేపట్టారన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు వివరించి దీక్షా దివస్



మిగతా 2 లో...

## శ్రీ సాయినాథుని మందిరాలలో ప్రత్యేక పూజలు

### కార్తీక మాసం ఆఖరి గురువారం కావడంతో పోటెత్తిన భక్తులు



**అశ్వారావు పేట, నవంబర్ 28, ప్రజాజ్యోతి:**

కార్తీక మాసం ఆఖరి గురువారం కావడంతో మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో భక్తులు బారులుతీరి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావు పేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి)కొనసాగించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబి హరిబాబు,పృధ్వీ, కోనేరు మురళీ కృష్ణ,రాజేష్,కట్టా సుబ్బారావు,రమాదేవి,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పూణేం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరుపరచాలి

**టేకులపల్లి, నవంబర్ 28, ప్రజాజ్యోతి :**

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పేద ప్రజల కోసం పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పనిచేస్తుందని కామ్రేడ్ రమేష్ గిరిజన కుటుంబంలో జన్మించి పేద ప్రజల కోసం పనిచేస్తున్న సమయాన పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సోషనీయమని అన్నారు. రాష్ట్రంలో దేశంలో పేద ప్రజలపై దౌర్జన్యాలకు. దోపిడీలకు పాల్పడుతూ అధికార పార్టీల అండదండలతో ప్రజలపై పెత్తనం చేస్తున్న వారిని ఏమనకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకుండా ప్రజల పక్షాన పోరాడుతున్న ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పూనుకోకుండా శాంతియుతంగా ప్రజలలో తలలో నాలుకల పనిచేస్తున్న రమేష్ ను కొంత కాలం నుండి వెంటాడుతూ గురువారం అక్రమంగా అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ అరెస్టును ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండిస్తున్నారని వారు తెలిపారు.

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి నాయకులను కార్యకర్తలను తరలించేందుకు బిఆర్ఎస్ నాయకులు కీలక పాత్ర వహించాలన్నారు. అనంతరం రేగా కాంతారావు మాట్లాడుతూ మన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబరు 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు కాబట్టి 29వ తేదీన దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్య మస్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.

### నేడు బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

నేడు జరిగే దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా ఉదయం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుల వద్దిరాజు రవిచంద్ర, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొననున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , బిందు తపస్వి , తెలంగాణ ఉద్యమకారుడు మలిదశ ఉద్యమకారుడు హుస్సేన్, అనుదీప్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఊపిరి.. దీక్ష దివస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

అప్పటికే మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి ఉవ్వెత్తున కొనసాగుతు రాష్ట్రమంతా ఏకమవుతుంది. అదే సమయంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై సంకల్పించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆమరణ నిరాహార దీక్షకు పునుకున్నాడు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ ప్రాంతానికి ఏళ్ల తరబడి జరుగుతున్న అన్యాయానికి అంతిమ తీర్పు తేలాల్సిందేనని దీక్ష పూనారు. 'తెలంగాణ వచ్చుడో – కెసిఆర్ సచ్చుడో' అనే నినాదంతో ప్రారంభించిన ఈ ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర కలలకు దిక్సూచిగా మారింది. 2009నవంబర్ 29 నా మొదలై డిసెంబర్ 9న ముగిసిన ఈ 'దీక్ష దివాస్' ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని కేంద్రంచే ప్రకటించేలా చేశాయి.

### అన్యాయాన్ని నిరసిస్తూ..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఏళ్లుగా తెలంగాణ వాదులు ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. ఉపశమన చర్యలతో కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఈ ఉద్యమాలను చల్లార్చి అణిచివేత యత్నాలను తీవ్రతరం చేసింది. అయితే కాలంగడుస్తున్న కొద్దీ మరో ఉద్యమం పురుడుపోసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనేధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రసమతి స్థాపకుడు కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఉవ్వెత్తుల తెర లేపాడు. తెలంగాణ వచ్చుడో...కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో 2009, నవంబరు 29 ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు.

### అడ్డంకులతోనే ఆమరణ నిరాహార దీక్ష

ఆరోజు దీక్షకు పూనుకున్న కేసీఆర్ కరీంనగర్ లోని ఉత్తర తెలంగాణ భవన్ నుండి సిద్దిపేటలోని రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన దీక్షా స్థలం వద్దకి బయల్దేరారు. అయితే మధ్య మార్గంలోనే కేసీఆర్ వాహనంను..కరీంనగర్, మానేరు బ్రిడ్జ్ సమీపంలోని అలుగునూరు చౌరస్తాలో పోలీసు బలగాలు, రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టారు. వాహనం నుంచి బలవంతంగా అతనిని అడ్డుకొని కిందికి దింపారు. అయితే ఎలాంటి అడ్డంకులకు ఆందోళన చెందకుండా రోడ్డుమీదే కెసిఆర్ ధర్నా చేస్తుండడంతో అతనిని ఖమ్మం జైలుకు తరలించారు. దీంతో జైలులోనే కెసిఆర్ తన దీక్షను ప్రారంభించారు.

### దీక్షలోని ప్రధాన ఘట్టాలు..

**– 29 నవంబర్ 2009 నాడు ఖమ్మం జైలులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభం**

**– డిసెంబరు 1న నేను లేకున్నా ఉద్యమం నడవాలి అని కేసీఆర్ ప్రకటన**

**– డిసెంబరు 2న భారతదేశ పార్లమెంట్ లో అద్వానీ ఈ దీక్షను ప్రస్తావించారు.**

**– ఆరోగ్యం క్షీణించడంతో డిసెంబరు 3న కేసీఆర్ ను హైదరాబాద్ లోని నిమ్స్ కు తరలించారు.**

**– 4 న 'తెలంగాణ వస్తే జైత్రయాత్ర, లేకుంటే నా శవయాత్ర' అని కేసీఆర్ ఆసుపత్రి నుండే ప్రకటన.**

**–5న వెంకటస్వామి, చిరంజీవి, చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ ఎంపీలు కలిసి దీక్ష విరమించాలని కెసిఆర్ ను కోరిన అతను నిరాకరించారు.**

**–6న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 14ఎఫ్ ను రద్దు చేస్తూ తీర్మానం చేశారు.**

**–7న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి.**

**– 8 న తెలంగాణ దిశగా సోనియా గాంధీ నిర్ణయం తీసుకున్నారు.**

**– డిసెంబరు 9న కాంగ్రెస్ కోర్ కమిటీ ఐదుసార్లు సమావేశమైంది.**

అక్కడితో తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన చేయాలన్న సోనియా సూచన మేరకు కేంద్ర హోంమంత్రి హోదాలో చిదంబరం తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ప్రారంభించామని ప్రకటన చేశారు. 11 రోజుల సుధీర్ఘ దీక్షతో తెలంగాణకు ఏకంచేసిన కేసిఆర్ తెలంగాణ ఏర్పాటు ప్రకటన తరువాత తన ఆమరణ దీక్షను విరమించాడు. అయితే దీక్ష సమయంలో కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో తెలంగాణలోని పలుచోట్ల నిరసనలు వెల్లువెత్తాయి, బంద్ లు జరిగాయి. ఎటు చూసినా జై తెలంగాణ అన్న నినాదమే వినిపించింది. వరుస బంద్ లతో బస్సులు, రైళ్లు స్తంభించిపోయాయి. లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇలా నాలుగున్నర కోట్లమంది ఒక్కటయ్యారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు నిరసనలు తెలిపాయి.

### అధికార, ప్రతిపక్ష పోరు..

ప్రత్యేక రాష్ట్రం కోసం కెసిఆర్ దీక్ష దివాస్ పేరిట పూనుకున్న దీక్షకి నేటికీ సరిగ్గా 15 ఏళ్లు. అయితే తెలంగాణ సిద్ధించి పదేళ్లు, దీక్షకు దశాబ్దన్నార కాలం గడిచిన తర్వాత ఈ దీక్ష దివాస్ అంశాన్ని తిరిగి రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులు తెర పైకి తేవడంతో మళ్లీ ప్రజల్లో ఈ అంశం చర్చనీయంగా మారింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతోంది. ఈ సంవత్సర పాలన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 7 తారీఖు వరకు విజయోత్సవ సభలను జరిపేందుకు సన్నద్ధమవుతున్న వేళ.. బిఆర్ఎస్ నాయకులు రెండు రోజుల ముందు నుండే ఈ దీక్ష దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి డిసెంబర్ 9 న ముగింపు పలుకుతామని ప్రకటించడం గమనార్హం. దీంతో ఈ ఉదాంతం అధికార, ప్రతిపక్ష పార్టీల పోరుకు ప్రత్యక్షంగా అద్దం పడుతుంది.

## కల్తీ తిండితో ఆగమవుతున్న ప్రజలు

(మొదటి పేజీ తరువాయి... )

నమోదు చేయాలి. ఆహారాన్ని శాంపిల్ గా తీసి ల్యాబ్ కు పంపించి అందులో ఆహారం కల్తీ అని తేలితే జైలుకు పంపించాలి. ఇది ఏమీ లేకుండా సంబంధిత అధికారులు మొద్దు నిద్ర పోతుంది. కొందరు అధికారులు మామూళ్ల మత్తులో పడి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. పెద్దపెద్ద హోటల్, రెస్టారెంట్లు మినహా పరిశుభ్రత పాటించడం లేదు. భోజనము, టిఫిన్స్ తయారీకి నాసిరికం సరుకులు కూరగాయలు వాడుతున్నారు. మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిడ్జ్ లో ఉంచి మరుసటి రోజున విక్రయిస్తున్నారు. మాంసం సైతం ఫ్రిడ్జ్ లో ఉంచి వాడుతున్నారు. దీనివల్ల ప్రజల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి రోగాల బారిన పడుతున్నారు. కళ్ళ ముందట ఎన్ని జరిగినా పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు నియోజకవర్గంలోకి గాని లేదా మండలంలో గాని రెండు నెలలకు ఒకసారి ఫుడ్ ఇన్స్పెక్టర్ వస్తూ ఉండాలి. కానీ ఇప్పటివరకు ఇన్స్పెక్టర్ వచ్చిన దాకాలు లేవని నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రజలు కల్తీ తిండితో రోగాల బారిన పడుతుంటే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇది ఇలాగనే కొనసాగితే మానవ మనుగుడికి ప్రమాదం అని కొందరు అభిప్రాయం.

## డేటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలి - కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి... )

కంప్యూటర్ ల్యాబులను ఉపయోగించుకోవాలన్నారు. పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, కరకగూడెం చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని , ఎంట్రీ ఆపరేటర్లు డేటా ఎంట్రి చేసేటప్పుడు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎంత సమయం పని చేశారు . ఎన్ని దరఖాస్తులు ఎంట్రీ చేశారనే పూర్తి వివరాలను రిజిస్టర్ల లో నమోదు చేయాలన్నారు. చంద్రుగొండ, ములకలపల్లి ఇల్లందు మండలాలలో భూ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని తహసిల్దారులు తమ పరిధిలోని ఏ ప్రాంతాల్లో ఎక్కువగా సెల్ ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై నివేదికలు అందించాలని కోరారు. ఇల్లందు మండలం మామిడిగూడెం, గుండాల, లక్ష్మీ దేవి పల్లి రేగళ్ల గ్రామాలలో భూ సమస్యలపై తగిన నివేదికలు అందించాలని తహసీల్దారులను ఆదేశించారు, జిల్లాలో పోడు పట్టాలు మంజూరై పాస్ పుస్తకాలు పొందని గిరిజన రైతులను ఐటిడిఏ అధికారుల సమన్వయంతో గుర్తించి ఆ జాబితాను జిల్లా అటవీశాఖ అధికారి సూచనలతో పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయడం ద్వారా పేద గిరిజన రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆ దిశగా నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎన్ని పూర్తయి లబ్ధిదారులకు మంజూరైనప్పటికీ వాటి ధ్రువపత్రాలు జారీ చేయనవి, పూర్తయి లబ్ధిదారుల ఎంపిక జరగని ఇళ్ల వివరాలు ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందుబాటులో ఉన్నవి తదితర వివరాలను నివేదికల రూపొందించాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు అనువైన ప్రదేశాలు కొత్తగూడెం మండలంలో టేకులపల్లి లో భద్రాచలం పరిధిలో దుమ్ముగూడెం లేదా చర్లలో స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో గుర్తించి తగిన నివేదికలు అందించాలని భద్రాచలం, కొత్తగూడెం ఆర్డీవో లను ఆదేశించారు, బూర్గంపాడు మండలంలో అంబేద్కర్ నగర్ కాలనీ వరద ప్రభావిత ప్రాంతం పునరావాసం కల్పించేందుకు బూర్గంపాడు లో అనువైన ప్రదేశం గుర్తించాలని తాహసీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

# కార్మికుల ప్రతీకల ఆవిష్కరణ





**ఇల్లందు / నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

సింగరేణి కార్మికుల ప్రతీకలను కరెంట్ ఆఫీస్ చౌరస్తాలో గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఏరియా జిఎం జాన్ ఆనంద్ లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని కార్మిక పని విధివిధానాలను కనభరిచేలా విగ్రహాలను రూపొందించి ఇల్లందు పట్టణంలోని అనువైన ప్రదేశం ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆయా విగ్రహాలని ఏర్పాటు చేయడం ద్వారా సింగరేణి సంస్థ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిభింబించాలన్నారు. ప్రతికల ఏర్పాటు ఇల్లందు పట్టణ ప్రజల కోరిక మేరకు ప్రతిష్టాపనజరుగుతుందని తెలిపారు. అదే విధంగా బొగ్గు పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా ఖ్యాతిని అందరికీ తెలియజేసేలా విగ్రహలను ఆవిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డీజీయం రవికుమార్, గుర్తింపు సంఘ నాయకుడు బాలాజీ, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ మరణం తీరనిలోటు

**మువ్వ వెంకటేశ్వరరావు**

**బూర్గంపహాడ్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

మండలంలోని సారపాక సిపిఐ కార్యాలయంలో సబ్కా నాగేశ్వరావు అధ్యక్షతన పోటు ప్రసాద్ సంతాపసభ నిర్వహించడం జరిగింది. బూర్గంపహడ్ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్ హైదరాబాదులో గురువారం తెల్లవారుజామున వాకింగ్ చేస్తూ గుండెపోటుతో మరణించిన వార్త తెలియజేయటానికి చింతిస్తున్నామని తెలిపారు. నిజాయితీకి నిలువెత్తు రూపం, కమ్యూనిస్టు లక్షణాలు కలిగిన వ్యక్తి ప్రసాద్ ను కోల్పోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రజా సమస్యల మీద ఎన్నో విప్లవ పోరాటాలు నిర్వహించి వాటిని సాధించిన ఘనతలో తన పాత్ర మరవలేనిదని అన్నారు. ప్రసాద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, తన కుటుంబ సభ్యులకు మనో ధైర్యంగా ఉండాలని కోరారు. ఉభయ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టులు అందరూ ఇకమీదట వాళ్ళ కుటుంబ సభ్యులకు తోడునీడగా ఉంటామని




అన్నారు. అనంతరం మాట్లా డుతూ ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. సిపిఐ బూర్గంపాడు మండల కమిటీ ప్రగాఢ సానుభూతి, ఘనమైన నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామరెడ్డి, మండల సహాయ కార్యదర్శిలు పాండవుల బిక్షం, సిద్ధార్థ సుబ్బారెడ్డి, మండల సీనియర్ నాయకులు సబ్కాం నాగేశ్వరావు, మల్సూర్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్ రావు, జహీరు, సోడే చంద్రయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## సామాజిక చైతన్య సారథి జ్యోతిరావు పూలే



**ఇల్లందు / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

సామాజిక చైతన్య సారథి జ్యోతిరావు పూలే అని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రో. వై. చిన్నప్పయ్య అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. తొలుత పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థలో ఉన్న సామాజిక చైతన్యానికి, నిమ్న వర్గాల అభివృద్ధికి, సమాజం చేత పీడించబడిన అణగారిన వర్గాల పక్షాన, అగ్ర వర్ణ కుటుంబ వ్యవస్థలో ఉన్న కట్టుబాట్లను ఛేదించిన సామాజిక చైతన్య సారథి, స్త్రీ విద్య కోసం, మహిళా సాధికారత కోసం జీవితకాలం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి. శేఖర్, టి. ప్రభాకర్ రావు, డా. బి. శ్రీదేవి, డా. బి. నాగేశ్వరరావు, పి. కృష్ణవేణి, పి. వెంకటేశ్వర్లు, డా. రాకేశ్ శ్రీరామ, డా. యం. వెంకటేశ్వర్ రావు, టి. రాజు, బి. సరిత, టి. సురేంద్ర కుమార్, డి. వెంకటేశ్వర్లు, టి. శ్రీకాంత్, పి. లక్ష్మణ్ రావు, వై. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం మానవ జీవనానికి అత్యంత ప్రమాదకరం




**ఇల్లందు / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

ప్లాస్టిక్ వాడకం మానవ జీవనానికి అత్యంత ప్రమాదకరమని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ లు పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ఇల్లందు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఇల్లందు పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు వ్యాపారస్తులు అందరు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ఇల్లందు పట్టణ మంతా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పూణెం రమేష్ ను కోర్టులో హాజరు పరచాలి న్యూ డెమోక్రసీ

**గుండాల / నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు పూణెం రమేష్ అలియాస్ పిఆర్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు కోరం సీతారాములు పర్షకి రవి యాసారపు వెంకన్న అరుణ్ , నరేష్ డిమాండ్ చేశారు. ఫోన్ నెంబర్ రమేష్ అలియాస్ పి ఆర్ నో గురువారం పోలీసులు అరెస్టు చేశారని అరెస్టు చేసిన తమ నాయకుడిని కోర్టులో హాజరు పరచాలని వారు ఒక ప్రకటనలో కోరారు

## దీక్షా -దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఇల్లందు / నవంబర్ 28, ప్రజాజ్యోతి:**

నేడు జరగనున్న దీక్షా –దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్.29. 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్ష –దివస్ కార్యక్రమం నిర్వహించబడునని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా కొత్తగూడెంకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవీలాల్ నాయక్, శీలం రమేష్, అజ్మీర భావుసింగ్ నాయక్, దేరంగుల పోషం, అబ్దుల్ నబీ, యండి. జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, లలిత్ కుమార్ పాసి, పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్యామిలీ డే వేడుకలు

**ఇల్లందు / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సిఈఆర్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ డే వేడుకలకు ఘనంగా నిర్వహించారు. జిఎం జాన్ ఆనంద్, సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ లు మాట్లాడుతూ ఈ ఫ్యామిలీ వేడుకల వల్ల ఉద్యోగులు, యాజమాన్యం మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని, తద్వారా ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేకుండా అందరూ ఒక తాటిపైకి వచ్చి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని మించి ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. తదుపరి సేవా సభ్యులు, శిక్షకులు, పిల్లల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఫ్యామిలీ డే లలో నిర్వహించిన ఆటల పోటిలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏరియా జియం జాన్ ఆనంద్, నిమ్మి ఆనంద్ లను సిఈఆర్ క్లబ్ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. ముందుగా జెకె స్కూల్ మైదానాన్ని బ్లాక్ డైమోండ్ స్టేడియంగా నామకరణం చేసి వాకింగ్ ట్రాక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, గుర్తింపు సంఘ ఉపాధ్యక్షుడు రాజారాం, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, సిఈఆర్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, ఫరీద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలి

**ఇల్లందు / నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**



సింగరేణి డిపెండెంట్ కారుణ్య నియామకాలలో 10 పాస్ కానీ వాళ్లకు విజిలెన్స్ పేరిట ఇటీవల వెలువడిన సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ను ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ కోరినట్లు ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో 10 పాస్ అయి, కారుణ్య నియామకాల తండ్రి ఈపిఆర్ సర్వీస్ రికార్డు ఆధ్వర్యంలో వయసు నిర్ధారణ చేసి ఉద్యోగాలు ఇచ్చేవారని తెలిపారు. కొంతమంది అధికారులు ఈపిఆర్ రికార్డు వయసు నిర్ధారించకుండా అనుమానం అనే దానితో అపెక్స్ మెడికల్ బోర్డుకు కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు పంపి 34 ఏళ్ళు ఉన్న వారికి 40 ఏళ్ళు అని చెప్పడం వల్ల కొంతమంది కోర్టుకు ఆశ్రయించినట్లు పేర్కొన్నారన్నారు. ప్రస్తుతం 10వ తరగతి పాస్ కానీ వారిని విజిలెన్స్ విచారణ పేరుతో 2 నుంచి 3 ఏళ్ళు కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నట్లు తెలిపారు. ఇటీవల విడుదలైన సర్క్యులర్ చట్ట విరుద్ధమని, దానిని వెంటనే రద్దు చేసి ఈపిఆర్ సర్వీస్ రికార్డు డాటా ప్రకారం అర్హత ఉంటే కారుణ్య నియామకాలను చేపట్టి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలి



**ఇల్లందు / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని, లాభాలవాట అందని కాంట్రాక్టు కార్మికులకు తక్షణమే రూ.5వేలు చెల్లించాలని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి . నజీర్ అహ్మద్ కోరారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గతంలో 18 రోజుల సమ్మెలో భాగంగా ఒప్పందంలోని పెండిం గ్ సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే ఈఎస్ఐ అమలుకు కృషి చేయాలన్నారు. చట్టబద్ధంగా జేఏసీతో అయిన ఒప్పందం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల 7వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని, నిర్ణయించినప్పటికీ కొన్ని సందర్భంలో పది నుంచి 20వ తేదీ వరకు వేతనాలు చెల్లించడం లేదని, దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఏఐటియుసీ కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జరిగే కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాలలో ఏఐటియుసి అగ్రభాగాన ఉంటుందని అందుకు కాంట్రాక్ట్ కార్మికులు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో బాలికల ప్రతిభ



**టేకులపల్లి / నవంబర్ 28 ( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు గీత, శ్రీహరిణి ,హర్షితలు ప్రభుత్వ పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో అత్యంత ప్రతిభ కనబరిచి బాలికలు ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థులను గైడ్ చేసిన ఉపాధ్యాయుడుని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ చదువులోనూ, వ్యక్తిగత జీవితంలో విజ్ఞానవంతులు గా ఉండాలి అని అన్నారు. చదువుకుని మీ పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉండాలని అన్నారు.

## ఐఎన్ టియుసి నాయకులు సింగరేణి సమస్యల పై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



**కొత్తగూడెం / నవంబర్ 28 ( ప్రజా జ్యోతి ):** సింగరేణిలోని పలు సమస్యలపై గురువారం కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , నరసింహారెడ్డి , సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్రావు , జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ ఆల్బర్ట్ , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల పలు సమస్యలపై ఏఐటియూసి తో 50 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం

**కొత్తగూడెం / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):** సింగరేణి కార్మికుల పలు సమస్యలపై డైరెక్టర్ (పి&పి) & 'పా' శ్రీ .వేంకటేశ్వర రెడ్డి గారి అధ్యక్షతన కొత్తగూడెం ,ఇల్లెందు క్లబ్ లో గురువారం గుర్తింపు కార్మిక సంఘం (ఏ ఐటిర యూ సి) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వి.సీతారామయ్య ,జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్ ,ఇతర తొమ్మిది ఏరియాల నాయకులతో 50 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముందుగా సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ శ్రీ.ఎన్.బలరామ్,ఐ ర్ ఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశాన్ని ఉద్దేశించి గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. అదే విధముగా ఏఐటియూసి గుర్తింపు సంఘంగా ఎన్నిక అయ్యాక జరుగుతున్న



మొదటి సంస్థలో 50వ నిర్మాణాత్మక సమావేశం సంధర్భముగా శుభాకాంక్షలు తెలిపారు. ఇప్ప టి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. అనంతరం డైరెక్టర్ (పి&పి)& 'పా' శ్రీ .వేంకటేశ్వర రెడ్డి తో సుహృధ్భావ వాతావరణంలో ఉద్యోగుల డిమాండ్ల పై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.ఎన్ .సి. డబ్ల్యూ. ఏ పరిధిలోకి రాని అన్ని అలవెన్సులు పెంచాలి. కార్మికులందరికీ కొత్త ఇన్సెంటివ్ పాలసీని ప్రవేశపెట్టాలి, ప్లే డేస్ , పిహెచ్ డిలలో ఎన్-1 పాలసీని రద్దు చేయాలన్నారు. 2000 ర్యాంక్ తో సంబంధం లేకుండా ప్రస్తుత మెరిట్ లర్ షిప్ 57 స్లాట్ లకు చెల్లించాలని, మెరిట్ స్కాలర్ షిప్ నురూ.50,000/-.కు పెంచాలని కోరారు. కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్న రామగుండంలోని మెడికల్ కాలేజీలో సింగరేణియన్లకు 25% MBBS సీట్లు రిజర్వ్ చేయాని తెలిపారు. కార్పోరేషన్ మెడికల్ బోర్డ్ ద్వారా అండర్ గ్రౌండ్ కి అనర్హులుగా ప్రకటించిన మైనింగ్ సిబ్బంది, ట్రేడ్స్ మెన్, ఈ.పి.ఆపరేటర్లు (సర్టిఫికెట్ హోల్డర్లు) కు సూటబుల్ జాబ్ అందించాలని, ఉపరితలంపై తగిన పని ఇవ్వాలన్నారు. సింగరేణి లో తొలగించబడిన జే.ఎం.ఇ.టి లను ఇతరులందరిని పునరుద్ధరించాలని, ప్రైవేట్ ఏజెన్సీలకు బదులుగా, సింగరేణి లోని అన్ని క్యాంటీన్ లను నాణ్యత, తగు పరిమాణంతో యాజమాన్యమే నిర్వహించాలన్నారు. క్యాంటీన్ ఖర్చు కోసం ప్రతి ఉద్యోగికి రోజుకు రూ.25/- అందించాలని, కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలన్నారు. కేడర్ స్కీమ్, ప్రమోషన్ పాలసీని సర్వే స్టాఫ్, కెమిస్ట్ లు (క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్ మెంట్), ఫారెస్ట్ డిపార్ట్ మెంట్, పారా-మెడికల్ స్టాఫ్, POAలు, వర్క్ షాప్ లలో మెల్టార్ లుగా, క్లర్కులలో (2019 మార్గదర్శకాల ప్రకారం).E.P.ఆపరేటర్లు Gr.-D నుండి Cకి, Gr-C నుండి Bకి సమయానుకూల ప్రమోషన్లలో పదోన్నతి కల్పించాలని కోరారు. పెండింగ్లో ఉన్న అన్ని డిపెండెంట్ ఉద్యోగ కేసులతో సహా వంచన, విజిలెన్స్ కేసులలో జప్తు చేయబడిన మొత్తాన్ని సమీక్షించి, క్లియర్ చేయాలని పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎంఈఓ జుంకీలాల్, సివిల్ సప్లై ఆర్ఐ వెంకటేశ్వర్లు.. మండలంలోని పలు పాఠశాల సందర్శన..

**జూలూరుపాడు / నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జూలూరుపాడు ఎంఈఓ జుంకీలాల్, సివిల్ సప్లై ఆర్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జూలూరుపాడు మండల పరిధిలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా వారు సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లోని సామాన్లను ఎప్పటికప్పుడు పరిశీలించి, బియ్యంలో రాళ్లు పురుగులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, పరిశుభ్రమైన కూరగాయలను ప్రతిరోజు వండే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. అదేవిధంగా వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యా



ర్థులకు భోజనం అందించే విషయంలో మెనూ ప్రకారం అందించకపోయిన, నాణ్యత ప్రమాణాలు పాటించకపోయిన కఠిన చర్య తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరా సాహెబ్, లక్ష్మీ నరసయ్య, పద్మజ, ఐఇఆర్పి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ మరణం సిపిఐకి తీరని లోటు

**జూలూరుపాడు / నవంబర్ 28(ప్రజా జ్యోతి ):** సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించి పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ బలోపేతం కోసం కార్మిక సమస్యల పైన పెద్ద ఎత్తున కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. పార్టీ విస్తరణలో తన కృషి మరవలేనిదని పోటు ప్రసాద్ మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని, ప్రసాద్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుండెపోటుకు గురై పోటు ప్రసాద్ మృతి చెందారు అన్న మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. పోటు ప్రసాద్ మృతికి సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం ప్రకటించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి sk నాగుల్ మీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి sk చాంద్ పాషా, యల్లంకి మధు, వలమల సామేలు, నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివకృష్ణ, కంచర్ల రాఘవేంద్రరావు, మహేష్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు నివాళులర్పించారు.



## 210 కిలోల గంజాయి పట్టివేత



**భద్రాచలం / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):** ఆంధ్రాలోని చింతూరు నుంచి కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమీషనర్ జానయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రాలోని చింతూరు నుంచి కారులో వస్తుండగా కూనవరం రోడ్ లోని ఆర్టీవో చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానం వచ్చి కారును తనిఖీ చేశారు. ఇద్దరు వ్యక్తులతో పాటు కారులో గంజాయి లభ్యం కావడంతో వారిని విచారించగా మహారాష్ట్రకు చెందిన పాండక్ నాథ్, దత్తాత్రేయ వాంగ్మారేలు గంజాయిని ఆంధ్రా చింతూరు నుంచి తీసుకువచ్చి మహారాష్ట్రలో విక్రయించేందుకు వెళుతున్నామని తెలిపినట్లు పేర్కొన్నారు. కారులో రూ.56లక్షల విలువైన గంజాయితో పాటు కారు, రెండు సెల్ఫోన్లు, ఇద్దరు. వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు వివరించారు. ఈ తనిఖీల్లో సీఐ రహీమున్నీసా బేగం, ఎస్సై అల్లూరి సీతారామరాజు, సిబ్బంది ఎలీమ్, కె.బాబు, వి వీరబాబు, రాజేష్, కిరెణ్, లలిత, సుజాతలు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయండి

# మంత్రి తుమ్మలకు, ఎమ్మెల్యే తెల్లంకు వినతి

**భద్రాచలం / నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

భద్రాచలంలో సమీకృత మార్కెట్ సముదాయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పంటలను నిల్వచేయడానికి సరైన మౌలిక



సదుపాయాలు ఉండటంలేదన్నారు. సమీకృత మార్కెట్ ఏర్పాటైతే రైతులు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తుమ్మలకు వివరించారు. భద్రాచలంలో సమీకృత మార్కెట్ ఏర్పాటుకు చొరవచూపి అవసరమైన నిధులు మంజూరు చేసేలా అధికారులకు సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, బుడగం శ్రీను, తోటకూర రవిశంకర్లు పాల్గొన్నారు.

## బైక్ పై తరలిస్తున్న నిషేధిత గంజాయి పట్టివేత

**టేకులపల్లి / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

బైక్ పై అక్రమంగా తరలిస్తున్న9 కేజీల నిషేధిత గంజాయిను కారుకొండ రామారావు క్రాస్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీల్లో గురువారం పట్టుకున్నారు. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో డోక్రాయి నుండి కొడకండ్లకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని కారుకొండ రామవరం క్రాస్ వద్ద తనిఖీ చేయగా 9 కేజీల అక్రమ గంజాయి ఉందని గుర్తించి పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ(రూరల్),నవంబర్29, (ప్రజా జ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం,కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఈ రోజు గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. రజనీకుమారి గారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణపుష్పములతో వైభవముగా సువర్ణపుష్పార్చన నిర్వహించబడినది,ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం,నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి,అదేవిధంగా కార్తీకమాసమును పురస్కరించుకొని దేవస్థానంలో గల శివలింగమునకు ఉదయం “మహన్యాస పూర్వక రుద్రాభిషేకం" దేవస్థాన వేద పండితులు,అర్చకులచే నిర్వహించబడినది,ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం,హరతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించబడినవి,అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు,ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రామయ్య సేవలో యదుగిరి యతిరాజ నారాయణ జీయర్ స్వామి

**భద్రాచలం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని కర్నాటక ప్రాంతంలో తిరునారాయణాపురం మేల్కోట దివ్యదేశం 41వ యదుగిరి యతి రాజ మఠం నారాయణ జీయర్ స్వామి గురువారం దర్శించుకున్నారు. తొలుత స్వామిజీకి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామిజీ ధ్వజస్థంభానికి పూజలు నిర్వహించి శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకోగా అర్చకులు శాస్త్రోకంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాలను దర్శించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఈఈ రవీందర్, ఏవో భవానీకృష్ణ, ఏఈవో శ్రావణ్ కుమార్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.




## నల్లబ్యాడ్జీలతో కేజీబీవీ ఉపాధ్యాయులు సిబ్బంది నిరసన




**భద్రాచలం / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

కేజీబీవీల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి కనీస టైమ్ స్కేల్ మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు, సిబ్బంది.నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కేజీబీవీల్లో పనిచేసే వారికి కనీస టైం స్కేల్ ఇవ్వకపోవడం విచారకరమన్నారు. కేర్ టేకర్లను నియమించాలని, చైల్డ్ కేర్ లీవ్స్ వసతి కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని గుర్తుచేశారు. సమస్యలను పరిష్కరించుకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్ చంద్, మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్. ఆశాలత, స్పెషల్ ఆఫీసర్ లీల మండల కార్యదర్శి పూర్ణ, పాఠశాల, కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రండి.... కదలి రండి... బిఆర్ఎస్ కార్యకర్తలారా-వనమా వెంకటేశ్వరరావు




**పాల్వంచ,నవంబర్ 29, (ప్రజా జ్యోతి ):**

ఈ రోజు అనగా శుక్రవారం నాడు దీక్షా దివస్ సందర్భంగా కె టీ ఆర్ పిలుపు మేరకు వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడమైనది,ఈ యొక్క బైక్ ర్యాలీకి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటారు,కావున బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకురాలు,అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు అందరూ ఉదయం 9:00 గంటల కల్లా సూపర్ బజార్ సెంటర్లోని రైల్వే స్టేషన్ కు చేరుకోగలరు.

# జియంను సన్మానించిన టేకులపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు



**టేకులపల్లి, నవంబర్ 28, ప్రజాజ్యోతి :**

ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఈనెల 30న పదవి విరమణ చేనున్న ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను టేకులపల్లి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ తాను 41 ఏళ్ల క్రితం సింగరేణి ఉద్యోగ ప్రస్థానాన్ని ఇల్లందులోనే ప్రారంభించడం జరిగిందని, పదవి విరమణ సైతం ఇల్లందులోనే చేయడం సంతోషకరమన్నారు. 17 నెలల క్రితం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించాలని, సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలతో పాటు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. తాను జిఎం గా ఇల్లందుకు ఉపయోగపడే కార్యక్రమాలు చేశానని అందులో భాగంగా ఇల్లందులోని జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్, 24 ఏరియా రన్స్ అండ్ గోల్డ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ తో పాటు, జెకె గ్రౌండ్లో లైటింగ్, సీసీ కెమెరాలు, అదేవిధంగా 24 ఏరియా కమ్యూనిటీ హాల్, వైసిఓఏ క్లబ్, టేకులపల్లి సిఆర్ క్లబ్ లను ఆధునికరించడం జరిగిందని తెలిపారు. ఇల్లందు ఏరియా పేరు చిరస్థాయిగా నిలిచిపోయేందుకు కరెంట్ ఆఫీస్ డివైడర్ మధ్యలో సింగరేణి ప్రతిమలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి అన్ని ఏరియాల కంటే ఇల్లందు ఏరియా అగ్రభాగాన నిలవడం సంతోషకరమన్నారు. జెకె కాలనీ కార్మిక వాడల్లో మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు 1.5 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జియం మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని మీడియా ప్రపంచానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా స్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ఇతర రంగాల్లో జరిగే మంచి చెడులను మీడియా వెలికి తీసి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి శ్రావణ్, శేషయ్య, రాము, రాయల ప్రశాంత్ , దస్రు, సందీప్, పాపారావు, టి జయంత్, వినోద్, రాధాకృష్ణ, సర్వేష్, వెంకటేశ్వర్లు,బి.సూర్య, డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవింద రావు, మేనేజర్ సౌరబ్ సుమన్,గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి

**పాల్వంచ(రూరల్),నవంబర్29, (ప్రజా జ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండల పరిధిలోని తోగూడెం గ్రామంలో పేకాట స్థావరం పై జిల్లా టాస్ ఫోర్స్ అధికారులు దాడి,ఎనిమిది మంది పేకాటరాయిళ్ళ ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 32000 నగదు,ఆరు సెల్ ఫోన్లు,స్వాధీనం చేసుకొని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలింపు.



## భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెల్లం సీతమ్మ

*భద్రాచలం టౌన్ / నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):*



భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ గా దుమ్ము గూడెం మండలం చిన్న బండి రేవు గ్రామానికి చెందిన తెల్లం సీతమ్మ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీసి కార్యదర్శి రఘునందనరావు బుధవారం ఉత్తర్వులు అందించారు. దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామానికి చెందిన తెల్లం సీతమ్మ తొలుత పర్ణశాల ఎంపీటీసీగా గెలుపొంది, ఆపై ఎంపీపీ గా పదవి బాధ్యతలు చేపట్టి, అనంతరం జడ్పిటిసిగా పోటీ చేసి గెలుపొందారు. ఈ క్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెల్లం సీతమ్మ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న తెల్లం సీతమ్మ, భద్రాచలం ప్రస్తుత ఎమ్మెల్యే వెంకట్రావుకు సోదరి. ఈ క్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దుమ్ముగూడెం ప్రాంత వాసికి వరించటం పై రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పెద్దనలబల్లికి చెందిన కనితి సమ్మయ్య, సభ్యులుగా ఉబ్బ బాలకృష్ణ, కట్టం వెంకటరమణ, కంగాల నాగయ్య, కారం శివాజీ, కోడి చంటి, కురసం రామ చిట్టి, సోయం జోహాన్ బాబు, కల్లూరి ఆదినారాయణ, సోందే తిరుపతిరావు, తెల్లం భీమరాజు లు నియమితులయ్యారు.

## గాయత్రి ఆలయంలో శ్రీ ధన్వంతరి వ్రతం

*భద్రాచలం టౌన్, నవంబర్ 28(ప్రజాజ్యోతి )*

ఆది వైద్యుడు శ్రీ ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని గురువారం యావత్ ప్రపంచం ప్రజానీకం సంపూర్ణ ఆయురారోగ్య, అభివృద్ధితో క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ లోకకల్యాణార్థం శ్రీ ధన్వంతరి వ్రతం భద్రాచలం శ్రీరామ గాయత్రి ఆలయంలొ జరిగింది.కరోనా వంటి సమస్త వైరస్ వ్యాధులు సోకకుండా ఉండేందుకు శ్రీ శీతల పరమేశ్వరి వ్రత పూజలు నిర్వహించరు. ఈ వ్రత పూజ కార్యక్రమాలు ఆలయ ధర్మకర్త రామ బ్రహ్మాచారి నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురోహితులు రమణ మూర్తి , మధు తో పాటు, మామిడి వీరభద్రం,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దీక్షా దివస్ ను జయప్రదం చేయండి: ఆకోజు

*భద్రాచలం, నవంబర్ 28 ప్రజాజ్యోతి:*



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 2009 నవంబర్ 29 ఉద్యమ చరిత్రలో లిఖించిన రోజని, కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగే దీక్షా దివస్ ను a జయప్రదం చేయాలని మండల బీఆర్ఎస్ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆమరణ దీక్ష చేపట్టి ఉద్యమానికి ఊపిరి ఊదిన నాయకుడు కేసీఆర్ అని, అనేక పదవులను సైతం త్యాగం చేసి తెలంగాణలో ఉద్యమాన్ని తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని ఢిల్లీకి చాటిచెప్పి ప్రభుత్వ పెద్దలు తల వంచి తెలంగాణ ఇచ్చే పరిస్థితి తీసుకువచ్చిన గొప్ప ఉద్యమనేత కేసీఆర్ అని కొనియాడారు. ఆ రోజును స్మరించుకుంటూ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్లో నిర్వహించే దీక్షా దివస్కు మండలంలోని కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ఉద్యమకారులు పెద్దసంఖ్యలో తరలివెళ్లి జయప్రదం చేయాలని కోరారు.

## సింహ గర్జన సభ కరపత్రాలు పంపిణీ

*భద్రాచలం టౌన్, నవంబర్ 28(ప్రజాజ్యోతి )*

భద్రాచలంలో గురువారం అశోక్ నగర్ కాలనీలో మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికి మాలల సింహ గర్జన సభ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దాసరి శేఖర్ మాట్లాడుతూ భద్రాచలంలో ఉన్న ప్రతి మాల కుటుంబాలు డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని కోరారు. భద్రాచలంలో ఉన్న ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. సినిగిరి చిట్టిబాబు, రవి దాసు,మారతా కుమారి,పాపయ్య,రమేష్, బేబీ ప్రసన్న కుమార్,దేవరాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవస్థాన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# ఘనంగా మండల పూజ మహోత్సవాలు

*పాల్వంచ,నవంబర్ 29, (ప్రజా జ్యోతి):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థాన స్వామి అయ్యప్ప వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మండల పూజ మహోత్సవాలు,అయ్యప్ప స్వామి దేవస్థానం నందు మండల పూజా కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజుల నుండి ఆలయంలో అయ్యప్ప మండల పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈ మండల పూజలో భాగంగా గత రాత్రి బొల్లోరి గూడెం నుండి పాల్వంచ అయ్యప్ప దేవస్థానం వరకు నగర పుర వీధులలో స్వాములు నగర సంకీర్తన అంగరంగ వైభవంగా నిర్వహించారు,నగర సంకీర్తన కార్యక్రమంలో స్వాములు భక్తి పాటలతో,నృత్యాలతో పాల్గొనడం జరిగిందని,అనంతరం ఆలయ ప్రధాన పూజారి నంబూద్రి మాధవన్,బృందావన నరసింహామూర్తి ఆధ్వర్యంలో అయ్యప్ప మండల పూజ కార్యక్రమాల్లో భాగంగా హోమగుండం కార్యక్రమాన్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సుమారు 5వేల మంది పైగా అయ్యప్ప స్వాములు పాల్గొనడం జరిగింది.. అయ్యప్ప మాలదారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసిన స్థానిక సిఐ వి.వినయ్ కుమార్,ఎస్ఐ సుమన్ మరియు పోలీస్ వారు తగు ఏర్పాట్లు చేయడంతో పాటు, మున్సిపల్ వారు, మరియు పాల్వంచ అన్నివర్గాల ప్రజల సహాయసహకారాలతో కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పూర్తి చేయడం జరిగిందని ట్రస్ట్ వారు తెలియజేశారు, అనంతరం అయ్యప్ప స్వామి మలదారులకు అల్పాహారం ఏర్పాటు చేశామని తెలియజేసిన శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థాన నూతన కమిటీ తెలియ చేశారు.

**ట్రస్ట్ సభ్యులు:–**

1.కొత్వాల శ్రీనివాస్ రావు,
2.మెడిద సంతోష్ గౌడ్,
3.మిరియాల కమలాకర్,
4.శ్రీను గురు స్వామి,
5.కనగల రాంబాబు,
6.కాల్వ భాస్కర్ రావు,
7.బండి లక్ష్మణ్,
8.మే రెడ్డి వేమ రెడ్డి,

**నుతన కమిటి:–**

అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బేతంశెట్టి వెంకట్, కొంచాడా సత్యం,అక్కినేని సతీష్, ఎన్ పి చారి వర్కింగ్ ప్రెసిడెంట్,మేరెడ్డి వేమా రెడ్డి,వైస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు,బండి నాగభూషణం,బి ఎన్ చారి,ప్రధాన కార్యదర్శి,కనగాల రాంబాబు, జాయింట్ సెక్రటరీలు,భోగిని శ్రీను, రెడ్డి మల్ల మణికంఠ,గాజుల కిరణ్. ఆర్గనైజింగ్ సెక్రటరీలు,మల్లెల నాగేందర్,ముదిగొండ వెంకన్న, మాలోతు రమేష్, ప్రచార కార్యదర్శులు,అయినాల నరేష్, మామిడి ప్రదీప్ కుమార్, గుంట్రు వేణు, దుర్గ ప్రసాద్ స్వీట్ మ్యాజిక్, కోశాధికారి సామ మాసి రెడ్డి,ఉప కోశాధికారులు, ఫారెస్ట్ ప్రసాద్, నవభారత్ ఆనంద్. ఉత్సవ కమిటీ సభ్యులు,పట్నం శెట్టి వినయ్, మనోహర్ నాయక్,పరిమి నాగభూషణం,భూక్యలక్ష్మోజి,చెరుకూరి పార్వతి,బట్టు మంజుల, వెంపటి సందీప్, కోరే కృష్ణ,పాల పోశం రమణ,దొంగల కృష్ణ,భూక్య నాగేశ్వరరావు.అన్నదాన కమిటీ సభ్యులు, గుండు రాజు, దామెర్ల రాంబాబు,సాయిని హేందర్, తమ్మినేని వెంకటకృష్ణ,దేశినేని సంతోష్ రావు,భూక్య సాయి కృష్ణ,బొల్లం రఘు,బి ఎస్ ఎస్ చక్రవర్తి,చల్లా లింగయ్య,బానోత్ రవి, బొత్స శంకర్,మేరెడ్డి శ్రీకాంత్,మంద శీను,కంచర్ల రామారావు,ఆరెళ్ళ గోవిందయ్య,కిలారు నాని.తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిఐటియు

*చర్ల,నవంబర్ 28( ప్రజా జ్యోతి )*



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేశారని ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నప్పటికీ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు ఒక్క రూపాయి కూడా వేతనాలు పెంచలేదని తక్షణమే వేతనాలు పెంచాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సిఐటియు ఆధ్వర్యంలో చర్ల ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు సంఘీభావం తెలిపి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు కారం నరేష్ సిఐటియు మండల నాయకులు పి బాలాజీ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు నిరోషా ,సమ్మక్క మాట్లాడారు. ప్రభుత్వం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డుకి అదనపు బడ్జెట్ కేటాయించాలని లేదంటే కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక వర్కర్ కి రెండు జతలు కాటన్ యూనిఫామ్ దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం చెల్లించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ మూడో తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. తక్కువ వేతనాలు చెల్లించి ఎక్కువ గంటలు పని చేయించుకుంటున్నారని విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా పోరాటం చేస్తామని తెలిపారు. అన్ని పాఠశాలల్లో వంట షెడ్లు నిర్మించాలని, వంట పాత్రలు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సి ఐ టి యూ నాయకులు, లీలావతి ,పద్మ, లక్ష్మి, రాణి ,వెంకటమ్మ మీడియం రాజేశ్వరి, విజయలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో ఎండు గంజాయి పట్టివేత

*భద్రాచలం,నవంబర్ 28,ప్రజాజ్యోతి:*



కొత్తగూడెం అబ్కారి అధికారి జానయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ అబ్కారి సూపరిండెంట్ కరం చంద్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని కూనవరం రోడులో వాహన తనిఖీలు జరుపుతుండగా 4.9కెజి లా ఎండు గంజాయి బైక్ తరలిస్తుండగా పట్టుపడడం జరిగింది. వీటి విలువ సుమారు 1 లక్ష 20వేల రూపాయలు ఉంటుది అని అబ్కారి ఎస్సై గౌతం తెలిపారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని నమోదు చేసినట్లు అబ్కారి ఎస్సై గౌతం తెలిపారు. ఈ తనిఖీలో సిబ్బంది రామకృష్ణ, హాబీబ్, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, రమేష్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ పూనం రమేష్ కు ఎటువంటి హాని తలపెట్టొద్దు

*టేకులపల్లి, నవంబర్ 28, ప్రజాజ్యోతి:*



ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురంలో అక్రమంగా అరెస్టు చేసిన అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనం రమేష్ కు ఎటువంటి హాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరుపరచాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల బాను చందర్, మండల కార్యదర్శి తోటకూరి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించాలి - ఎమ్మెల్యే పాయం

మణుగూరు, నవంబర్ 28, ప్రజాజ్యోతి:



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ప్రజాభవన్ కార్యాలయంలో ఏడు మండలాల ఆధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ... ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గడపకు తెలిసేలా అదేవిధంగా నిరుపేదలకు అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రజాపాలన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. అంతేకాకుండా అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నాయకులు వేడుకల్లో పాల్గొనేలా చేసి విజయవంతం చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నాయకులను, కార్యకర్తలను కాపాడుకునే విధంగా పనిచేయాలని సూచించారు. మండలాలలో నెలకొని ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. అనంతరం పాయంను ఏడు మండలాల ఆధ్యక్షులు మర్యాదపూర్వకంగా సన్మానించారు.

# పేద ప్రజలకు భరోసా కల్పించాలి

### ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాల్సిందే.... ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినేపల్లి ప్రభాకర్

### సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

అశ్వారావు పేట, నవంబర్ 28, ప్రజాజ్యోతి:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ పేద ప్రజలకు భరోసా కల్పించాలని అఖిలభారత ప్రగతిశీలా వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టి, తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు అర్హులైన పేదలందరికి ఇంటి స్థలం తోపాటు నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలని వృద్ధులకు ,వికలాంగులకు పెన్షన్ పెంచి అందించాలన్నారు.




పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు అందించాలని, పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఎర్రగుంటపల్లి వద్ద పేద ప్రజలు ఇంటి స్థలాలను ఏర్పాటు చేసుకునే ప్రయత్నంలో అధికారులు సమస్యలు సృష్టిస్తున్నారని పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంగాలకల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, ప్రగతిశీల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బానిస లక్ష్మణరావు, కుంజా అర్జున్, గొంది లక్ష్మి, కంగాల గోవిందరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



ములకలపల్లి, నవంబర్ 28, ప్రజా జ్యోతి:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మొగరాలగుప్ప గ్రామంలో వృద్ధులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రి తుమ్మల పుట్టినరోజు ను అభిమానులు, నిడాడంబరంగా నిర్వహించాలని, జన్మదిన వేడుకలకు పెట్టే ఖర్చుతో పేదలకు సాయం చేయలన్న తుమ్మల పిలుపు మేరకు పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసరి వెంకటేశ్వర్లు, గడ్డం బాబు, కిసరి గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ మహాసంగ ఆధ్వర్యంలో శాంతియుత సమావేశం

చంద్రుగొండ, నవంబర్ 28 ( ప్రజాజ్యోతి ):



ఈనెల 30న చంద్రుగొండ మండలం అయ్యన్న పాలెం లక్ష్య గార్డెన్స్ లో విశ్వహిందూ పరిషత్ మహాసంగు ఆధ్వర్యంలో శాంతియుత సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విశ్వహిందూ మహా సంఘం పీఠాధిపతుల ఆదేశానుసారం రాష్ట్రంలోని శివశక్తుల పూజారుల సమస్యల పరిష్కారం కొరకు జరగనున్న ఈ సమావేశానికి గురూజీ నేషనల్ కోఆర్డినేటర్ శాంతి ముకేశ్నాథ్, మహారాష్ట్ర జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మీ ఠాకూర్, ఉత్తర భారతదేశ ఉపాధ్యక్షులు వీరేందర్ దీర్దాస్ శర్మ, రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు నితీష్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు రమేష్ కేతన్, కార్యనిర్వాహక అధ్యక్షులు వైభవ సూర్య, జాతీయ ప్రధాన కార్యదర్శి కుశాల్ పరివాళి ,కర్ణాటక మహా మంత్రి మహావీర్ కొరవి లు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

### బడుగు బలహీన వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే–రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ,నవంబర్29, (ప్రజా జ్యోతి ):

దేశంలోని బడుగు బలహీన వెనుకబడిన అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే అని డిసిఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం ఖమ్మంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో చైర్మన్ కొత్వాల తో పాటు పాలకవర్గ సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కులావివక్ష నిర్మూలనతో పాటు అంటరానితనంపై పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు, పూలే ఆశయాలు కనుగుణంగా బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడాలని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే.సందీప్, డైరెక్టర్లు నాగు బండి శ్రీనివాసరావు, పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, మారుతి ఎట్టయ్య, తోళ్ల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు



# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



భద్రాచలం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామి వారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధులకు స్వెట్టర్లు పంపిణీ



భద్రాచలం టౌన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):

స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయంలో బడుగు, బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మజ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా అప్పన్నదాసుబాబు సహకారంతో సంస్థ అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు స్వెటర్లను గురువారం వితరణగా అందజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, భారత వాస్తిక సమాజం అధ్యక్షులు జీడి సారయ్య, సామాజిక ఉద్యమనాయకులు డాక్టర్ భామప్రసాద్లు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం ఎనలేని పోరాటాలు చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు కోట ప్రభాకర్, మారం ఈశ్వర్రెడ్డి, జాన్కుమార్, అర్జున్, అప్పారావు, రాణి, రమాదేవి, కుమార్, సామాజిక ఉద్యమ నాయకులు అలవాల రాజా పెరియార్, మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు జానకిరామ్, రామకృష్ణ, శ్రీనివాస్, వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

### మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో

అశ్వాపురం, నవంబర్ 28,ప్రజాజ్యోతి

అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళల అణగారిన కులాల ప్రజలకువిద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో అనేక రంగాలకు ఆయన కృషి విస్తరించింది చెట్టి సురేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి సాంఘిక సంస్కర్త సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహానీయుడు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి మరియు హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త ప్రధానంగా సమాజంలోని కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దార పోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే. పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కల్లూరి నరసింహారావు, షేక్ షారుక్ పాషా, లింగన్న, జర్పుల లక్ష్మణ్, కనతాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

